15-03-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - జ్ఞానసాగరుడైన తండ్రి మీకు రత్నాలతో పళ్ళాలను నింపి-నింపి ఇస్తారు, ఎంత కావాలనుకుంటే అంతగా మీ జోలెను నింపుకోండి, అన్ని చింతల నుండి నిశ్చింతులుగా అయిపోండి"

ప్రశ్న:- జ్ఞాన మార్గంలోని ఏ విషయమును భక్తి మార్గంలో కూడా ఇష్టపడతారు?

జవాబు:- స్వచ్ఛత. జ్ఞాన మార్గంలో పిల్లలైన మీరు స్వచ్ఛముగా అవుతారు. తండ్రి మీ మురికిపట్టిన వస్త్రాలను స్వచ్ఛముగా తయారుచేయడానికి వచ్చారు, ఎప్పుడైతే ఆత్మ స్వచ్ఛముగా అనగా పావనముగా అవుతుందో అప్పుడు ఇంటికి వెళ్ళేందుకు, ఎగిరేందుకు రెక్కలు వస్తాయి. భక్తిలో కూడా స్వచ్ఛతను చాలా ఇష్టపడతారు. స్వచ్ఛముగా అయ్యేందుకు గంగలోకి వెళ్ళి స్నానం చేస్తారు, కానీ నీటితో ఆత్మ స్వచ్ఛముగా అవ్వలేదు.

ఓం శాంతి. మధురాతి-మధురమైన పిల్లలూ, మీరు స్మృతి యాత్రను మర్చిపోకూడదు. మీరు ఉదయం వేళ ఈ అభ్యాసమును చేస్తారు, అందులో వాణి నడవదు ఎందుకంటే అది నిర్వాణధామములోకి వెళ్ళేందుకు యుక్తి. పావనంగా అవ్వకుండా పిల్లలైన మీరు వెళ్ళలేరు, ఎగరలేరు. ఇది కూడా మీరు అర్థం చేసుకున్నారు - ఎప్పుడైతే సత్యయుగము వచ్చేది ఉంటుందో, అప్పుడు ఎంతమంది ఆత్మలు ఎగిరి వెళ్తారు. ఇప్పుడు ఎన్ని కోట్లాది ఆత్మలు ఉన్నారు. అక్కడ సత్యయుగములో కొన్ని లక్షల మంది మాత్రమే మిగులుతారు. మిగిలినవారంతా ఎగిరిపోతారు. తప్పకుండా ఎవరో ఒకరు వచ్చి రెక్కలు ఇస్తారు కదా. ఈ స్మృతియాత్ర ద్వారానే ఆత్మ పవిత్రంగా అవుతుంది. పావనంగా అయ్యేందుకు ఇది తప్ప ఇంకే ఉపాయమూ లేదు. పతితపావనుడు అని కూడా ఒక్క తండ్రినే అంటారు, మళ్ళీ కొందరు ఈశ్వరుడు అంటారు, పరమాత్మ అంటారు లేక భగవంతుడు అని అంటారు. వారు ఒక్కరే. అనేకులు లేరు. అందరికీ తండ్రి ఒక్కరే. లౌకిక తండ్రి అందరికీ వేర్వేరుగా ఉంటారు. పారలౌకిక తండ్రి అయితే అందరికీ ఒక్కరే. వారొక్కరు ఎప్పుడైతే వస్తారో, అప్పుడు అందరికీ సుఖమును ఇచ్చి వెళ్తారు. మళ్ళీ సుఖములో వారిని స్మృతి చేయవలసిన అవసరం లేదు. అది కూడా గతించిపోయింది కదా. ఇప్పుడు తండ్రి కూర్చొని పాస్ట్, ప్రెజెంట్ మరియు ఫ్యూచర్ (భూత, వర్తమాన మరియు భవిష్యత్తు) యొక్క అర్థాన్ని వివరిస్తారు. వృక్షము యొక్క పాస్ట్, ప్రెజెంట్ మరియు ఫ్యూచర్ చాలా సహజము. బీజము నుండి వృక్షము ఏ విధముగా వెలువడుతుందో మీకు తెలుసు. మళ్ళీ అది వృద్ధి చెందుతూ-చెందుతూ ఆఖరికి చివరికి చేరుకుంటుంది. దానిని ఆదిమధ్యాంతాలు అని అంటారు. ఇది వెరైటీ ధర్మాల, వెరైటీ రూపురేఖల వృక్షము. అందరి రూపురేఖలూ ఎవరివి వారివి. పుష్పాలకు సంబంధించి మీరు గమనిస్తారు, వృక్షాలు ఎలా ఉంటే అటువంటి పుష్పాలే వెలువడతాయి. వాటన్నింటి పుష్పాల యొక్క రూపురేఖలు ఒకే విధముగా ఉంటాయి. కానీ ఈ మనుష్య సృష్టిరూపీ వృక్షములో వెరైటీ ఉంది. అక్కడ ప్రతి వృక్షము యొక్క శోభ వేర్వేరుగా ఉంటుంది. ఈ వృక్షములో అనేకరకాల శోభలు ఉన్నాయి. తండ్రి అర్థం చేయిస్తారు - శ్యామసుందరుడు అన్నది దేవీ-దేవతలకు వర్తిస్తుందని. ఎప్పుడైతే వారు సతోప్రధానము నుండి తమోప్రధానముగా అవుతారో, అప్పుడు వారే సుందరము నుండి శ్యామముగా అవుతారు. ఈ విధంగా శ్యామసుందరులుగా ఇంకే ధర్మములోనూ అవ్వరు. వారి రూపురేఖలను కూడా చూడండి. జపానీయుల రూపురేఖలు, యూరోపియన్ల రూపురేఖలు, చైనీయుల రూపురేఖలను చూడండి. భారత్ వారి రూపురేఖలు మారిపోతూ ఉంటాయి. వారి కొరకే శ్యామసుందరులు అన్న గాయనము ఉంది, ఇంకే ధర్మానికీ ఈ విధంగా గాయనము లేదు. ఇది మనుష్యసృష్టి వృక్షము. వెరైటీ ధర్మాలు ఉన్నాయి. వారందరూ నంబరువారుగా ఎలా వస్తారు అన్న జ్ఞానమంతా పిల్లలైన మీకు ఇప్పుడు లభిస్తుంది. ఇంకెవరూ ఈ విషయాన్ని అర్థం చేయించలేరు. ఈ కల్పము 5,000 సంవత్సరాలది. దీనిని వృక్షము అని అనండి లేక ప్రపంచము అని అనండి, సగంలో భక్తి ఉంది, దానిని రావణ రాజ్యం అని అంటారు. పంచ వికారాల రాజ్యం కొనసాగుతుంది, కామచితి పైకి ఎక్కి పతితులుగా, నల్లగా అయిపోతారు. రావణ సాంప్రదాయం వారి నడవడికలో మరియు దైవీ సాంప్రదాయం వారి నడవడికలో రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. మనుష్యులు దేవతల మహిమను గానం చేస్తారు, స్వయాన్ని నీచులుగా, పాపులుగా పిలుచుకుంటారు. అనేక రకాల మనుష్యులు ఉన్నారు. మీరు భక్తినైతే ఎంతగానో చేసారు. పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ, భక్తి చేస్తూ వచ్చారు. మొదట అవ్యభిచారీ భక్తి జరుగుతుంది. మొదట ఒక్కరి భక్తినే ప్రారంభిస్తారు, ఆ తర్వాత అది వ్యభిచారిగా అయిపోతుంది. మళ్ళీ అంతిమంలో పూర్తిగా వ్యభిచారిగా అయిపోతారు, అప్పుడు తండ్రి వచ్చి అవ్యభిచారీ జ్ఞానాన్ని అందిస్తారు. ఆ జ్ఞానం ద్వారా సద్గతి లభిస్తుంది అన్నదాని గురించి ఎప్పటివరకైతే తెలియదో, అప్పటివరకూ భక్తి అహంకారములోనే ఉంటారు. జ్ఞానసాగరుడు ఒక్క

పరమాత్మయేనని తెలియదు. భక్తిలో ఎన్ని వేదశాస్త్రాలను గుర్తుంచుకుని కంఠస్థం చేసి నోటితో వల్లె వేస్తూ ఉంటారు కూడా. ఇదంతా భక్తి విస్తారము. ఇది భక్తి యొక్క శోభ. ఇది మృగతృష్ణ సమానమైన శోభ అని తండ్రి అంటారు. ఆ ఇసుక, దూరం నుండి నీరు వలె, వెండి వలె మెరుస్తుంది. లేడికి దాహం కలిగితే, అప్పుడది ఆ ఇసుకలో పరిగెడుతూ-పరిగెడుతూ చిక్కుకుంటుంది. భక్తి కూడా అటువంటిదే, అందులో అందరూ చిక్కుకొని ఉన్నారు. దాని నుండి బయటకు తీసేందుకు పిల్లలు కష్టపడవలసి వస్తుంది. ఇందులో విఘ్నాలు కూడా కలుగుతాయి ఎందుకంటే తండ్రి పవిత్రముగా తయారుచేస్తారు. ద్రౌపది కూడా పిలిచారు. మొత్తం ప్రపంచమంతటిలోనూ ద్రౌపదులు మరియు దుర్యోధనులు ఉన్నారు. మీరందరూ పార్వతులే, మీరు అమర కథను వింటున్నారు అని కూడా మళ్ళీ అంటారు. అమరలోకంలోకి వెళ్ళేందుకు తండ్రి మీకు అమరకథను వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇది మృత్యులోకము. ఇక్కడ అకాల మరణాలు సంభవిస్తూ ఉంటాయి. కూర్చుని-కూర్చునే హార్ట్ ఫెయిల్ అయిపోతారు. మీరు హాస్పిటల్ కి వెళ్ళి అర్థం చేయించవచ్చు - ఇక్కడ మీ ఆయువు ఎంత తక్కువగా ఉంది, రోగగ్రస్థులుగా అయిపోతూ ఉంటారు. అక్కడ అనారోగ్యమనేదే ఉండదు.

భగవానువాచ - స్వయాన్ని ఆత్మగా భావించండి, తండ్రినైన నన్ను స్మృతి చేయండి. ఇతరుల నుండి మీ మమకారాన్ని తొలగించినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి. మళ్ళీ ఎప్పుడూ రోగగ్రస్థులుగా అవ్వరు, మృత్యువు కబళించదు, ఆయువు కూడా పెరుగుతుంది. ఈ దేవతల ఆయువు ఎక్కువగా ఉండేది కదా. మరి ఎక్కువ ఆయువు కలవారు ఎక్కడికి వెళ్ళారు? పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ ఆయువు తగ్గిపోతుంది. ఇది సుఖ-దుఃఖాల ఆట, దీని గురించి ఎవరికీ తెలియదు. మేళాలు మొదలైనవి ఎన్ని జరుగుతూ ఉంటాయి. కుంభమేళాలలో స్నానం చేయడానికి ఎంతమంది వెళ్ళి గుమికూడతారు, కానీ దాని వలన లాభమేమీ లేదు. మీరు రోజూ స్నానం చేస్తారు, అన్నిచోట్లకూ నీరు సాగరము నుండే వస్తుంది. అన్నింటికన్నా మంచినీరు బావిలోని నీరు. నదులలోనైతే చెత్త కలుస్తూ ఉంటుంది. బావిలోని నీరు సహజసిద్ధంగా శుద్ధంగా ఉంటుంది. కావున దానితో స్నానం చేయడం చాలా మంచిది. మొదట ఈ ఆచారము ఉండేది, ఇప్పుడు నదులలో స్నానం చేసే ఆచారము వచ్చింది. భక్తి మార్గంలో కూడా స్వచ్ఛతను ఇష్టపడతారు. మీరు వచ్చి మమ్మల్ని స్వచ్ఛముగా తయారుచేయండి అని అప్పుడు పరమాత్మను పిలుస్తారు. గురునానక్ కూడా - మురికిపట్టిన వస్త్రాలను ఉతికినట్లు... అని పరమాత్మ మహిమను చేసారు. తండ్రి వచ్చి మురికిపట్టిన వస్త్రాలను స్వచ్ఛముగా తయారుచేస్తారు. ఇక్కడ తండ్రి ఆత్మను స్వచ్ఛముగా తయారుచేస్తారు. వారైతే ఆత్మను నిర్లేపిగా భావిస్తారు. తండ్రి అంటారు - ఇది రావణ రాజ్యము. ఇది సృష్టి యొక్క దిగే కళ. మీ ఎక్కే కళ ద్వారా అందరూ లాభాన్ని పొందుతారు అని గాయనము కూడా ఉంది. సర్వుల సద్గతి జరుగుతుంది. ఓ బాబా, మీ ద్వారా అందరికీ లాభం కలుగుతుంది, సత్యయుగములో అందరికీ లాభం కలుగుతుంది. అక్కడ అందరూ శాంతిలో ఉంటారు, ఒకే రాజ్యం ఉంటుంది. ఆ సమయంలో మిగిలినవారంతా శాంతిధామంలో ఉంటారు. విశ్వంలో శాంతి ఏర్పడాలని ఇప్పుడు వీరు కష్టపడతారు. వారిని అడగండి - ఇప్పుడు మీరు శాంతిని కోరుకుంటున్నారంటే, ఇంతకుముందు ఎప్పుడైనా అది ఉండేదా? ఇప్పుడు ఇంకా కలియుగానికి 40,000 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి అని వారు అంటారు. మనుష్యులు ఘోర అంధకారములో ఉన్నారు. మొత్తం 5,000 సంవత్సరాలు కల్పం ఎక్కడ, ఒక్క కలియుగానికే ఇంకా 40,000 సంవత్సరాలు మిగిలియున్నాయి అని చెప్పడం ఎక్కడ! అనేక మతాలు ఉన్నాయి. తండ్రి వచ్చి - జన్మలు కూడా 84 ఉన్నాయి అన్న సత్యాన్ని తెలియజేస్తారు. లక్షల సంవత్సరాలు ఉన్నట్లయితే మనుష్యులు జంతువులు మొదలైనవాటిగా కూడా అవ్వవచ్చు, కానీ నియమమే లేదు. 84 జన్మలు మనుష్యులవే తీసుకుంటారు. వాటి లెక్కాచారాన్ని కూడా తండ్రి తెలియజేస్తారు. ఈ జ్ఞానాన్ని పిల్లలైన మీరు ధారణ చేయాలి. ఋషులు-మునులు అయితే నేతి-నేతి అంటూ వచ్చారు అనగా మాకు తెలియదు అని అన్నారు కావున నాస్తికులు అవుతారు. తప్పకుండా ఆస్తికులు కూడా ఎవరో ఉండి ఉండవచ్చు. దేవతలు ఆస్తికులు, నాస్తికులు రావణరాజ్యంలో ఉంటారు. జ్ఞానం ద్వారా మీరు ఆస్తికులుగా అవుతారు, మళ్ళీ 21 జన్మల వారసత్వము లభిస్తుంది. అప్పుడిక జ్ఞానం అవసరం ఉండదు. ఇప్పుడిది పురుషోత్తమ సంగమయుగము, ఇప్పుడు మనం ఉత్తమోత్తమ పురుషులుగా, స్వర్గాధిపతులుగా అవుతున్నాము. ఇందులో ఎవరు ఎంత చదువుతారో, అంత ఉన్నత పదవిని పొందుతారు. బాగా చదువుకున్నట్లయితే విశ్వాధిపతులుగా అవుతారు, లేకపోతే తక్కువ పదవిని పొందుతారు. కానీ అది సుఖమయమైన రాజ్యము. ఇక్కడ ఉన్నది దుఃఖమయమైన రాజ్యము. ఆస్తికులుగా అయినట్లయితే సుఖమయమైన రాజ్యాన్ని పొందుతారు. మళ్ళీ రావణుడు రావడంతో నాస్తికులుగా అవుతారు, అప్పుడు దుఃఖము కలుగుతుంది. భారత్ ఎప్పుడైతే సుసంపన్నంగా ఉండేదో, అప్పుడు అపారమైన ధనము ఉండేది. సోమనాథ మందిరము ఎంత గొప్పగా తయారుచేయబడి ఉంది. మందిరాన్ని తయారుచేయడానికే అంతటి ధనము ఉంటే, మరి స్వయంగా వారి వద్ద ఎంత ధనము ఉండి ఉండవచ్చు!

ఇంత ధనము ఎక్కడి నుండి లభించింది? సాగరుడు పళ్ళాలను నింపి-నింపి ఇచ్చారని శాస్త్రాలలో వ్రాసి ఉంది. ఇప్పుడు జ్ఞానసాగరుడు మీకు రత్నాల పళ్ళాలను నింపి ఇస్తున్నారు. ఇప్పుడు మీ జోలె నిండుతోంది. వారు శంకరుని ముందుకు వెళ్ళి - జోలెను నింపండి అని అంటారు, వారికి తండ్రి గురించి తెలియదు. తండ్రి మన జోలెను నింపుతున్నారని ఇప్పుడు మీకు తెలుసు. ఎవరికి ఎంత కావాలనుకుంటే అంత నింపుకోండి. ఎంత మంచి రీతిలో చదివితే, అంతటి స్కాలర్షిప్ లభిస్తుంది. కావాలనుకుంటే ఉన్నతోన్నతులుగా, ద్వికిరీటధారులుగా అవ్వండి, కావాలనుకుంటే పేద ప్రజలుగా లేక దాస-దాసీలుగా అవ్వండి. ఎంతోమంది వదిలి కూడా వెళ్ళిపోతారు, ఇది కూడా డ్రామాలో నిశ్చయించబడి ఉంది. తండ్రి అంటారు - నాకు ఎటువంటి చింతా లేదు, నేను చింతల నుండి అతీతంగా ఉంటాను, మిమ్మల్ని కూడా ఆ విధముగా తయారుచేస్తున్నాను. స్వామి, సద్గురువు అయిన పరమాత్మ చింతల నుండి నిశ్చింతులుగా చేస్తారు... అని అంటారు. అందరికీ తండ్రియైన ఆ స్వామిని యజమాని అని కూడా అంటారు. తండ్రి అంటారు - నేను మీ అనంతమైన శిక్షకుడను కూడా. భక్తి మార్గంలో మీరు అనేక టీచర్ల నుండి అనేక విద్యలను చదువుతారు. తండ్రి మీకు ఏదైతే చదివిస్తారో, అది అన్నింటికన్నా అతీతమైన జ్ఞానము. వారు జ్ఞానసాగరుడు, అన్నీ తెలిసినవారు అని అనకండి. మీకు మా లోపల ఏముందో తెలుసు కదా అని చాలా మంది అంటారు. తండ్రి అంటారు - నాకేమీ తెలియదు, నేనైతే పిల్లలైన మిమ్మల్ని చదివించేందుకే వస్తాను, ఆత్మలైన మీరు మీ ఆసనముపై విరాజమానమై ఉన్నారు, నేను కూడా ఈ ఆసనముపై కూర్చుని ఉన్నాను. ఆత్మ ఎంత చిన్నని బిందువు అన్నది ఎవరికీ తెలియదు. అందుకే తండ్రి అంటారు - మొదట ఆత్మ గురించి అర్థం చేసుకోండి, అప్పుడు తండ్రిని అర్థం చేసుకోగలరు అని. తండ్రి మొట్టమొదట ఆత్మ జ్ఞానాన్ని అర్థం చేయిస్తారు. ఆ తర్వాత తండ్రి పరిచయాన్ని ఇస్తారు. భక్తిలో సాలిగ్రామాలను తయారుచేసి వాటిని పూజించి, ఆ తర్వాత అంతం చేసేస్తారు. ఇదంతా బొమ్మల పూజ అని తండ్రి అంటారు. ఎవరైతే ఈ విషయాలన్నింటినీ బాగా అర్థం చేసుకుంటారో, వారు ఇతరుల కళ్యాణమును కూడా చేస్తారు. తండ్రి కళ్యాణకారి కావున పిల్లలు కూడా ఆ విధంగా తయారవ్వాలి. కొందరైతే ఇతరులను ఊబిలో నుండి బయటకు తీస్తూ-తీస్తూ స్వయమే చిక్కుకుంటారు, అపవిత్రులుగా అయిపోతారు. చేసుకున్న సంపాదన అంతటినీ సమాప్తం చేసుకుంటారు, అందుకే తండ్రి అంటారు - జాగ్రత్తగా ఉండండి. కామచితిపై కూర్చోవడం వలనే మీరు నల్లగా అయిపోయారు. మీరు అంటారు - మేము తెల్లగా ఉండేవారము, మళ్ళీ నల్లగా అయ్యాము, మేమే దేవతలుగా ఉండేవారము, మేమే కిందకు దిగిపోయాము అని. లేకపోతే 84 జన్మలను ఎవరు తీసుకుంటారు. ఈ లెక్కను తండ్రి అర్థం చేయిస్తారు. పిల్లలు ఎంతగానో కష్టపడవలసి ఉంటుంది. అర్ధకల్పం ఏ విషయసాగరములోనైతే పడి ఉన్నారో, దాని నుండి బయటకు తీయడం అంత సులువేమీ కాదు. ఒకవేళ ఎవరైనా కొద్దిగా జ్ఞానం తీసుకున్నా కానీ, ఆ జ్ఞానము వినాశనమవ్వదు. ఇది సత్యనారాయణునిగా అయ్యేటువంటి కథ, మళ్ళీ ప్రజలు కూడా తయారవుతారు. కొద్దిగా అర్థం చేసుకొని వెళ్ళిపోతారు, అయితే వారు మళ్ళీ వచ్చి అర్థం చేసుకోవచ్చు. ముున్ముందు మనుష్యులకు వైరాగ్యము కూడా కలుగుతుంది. ఏ విధంగా స్మశానములో వైరాగ్యము కలుగుతుంది, బయటకు వెళ్ళడంతో అది సమాప్తమైపోతుంది. అలాగే మీరు కూడా ఎప్పుడైతే అర్థం చేయిస్తారో, అప్పుడు బాగుంది-బాగుంది అని అంటారు, బయటకు వెళ్ళగానే సమాప్తమైపోతుంది. ఈ పని పూర్తి చేసి వస్తాము అని అంటారు. బయటకు వెళ్ళినట్లయితే మాయ తలను తిప్పేస్తుంది. కోట్లలో ఏ ఒక్కరో వెలువడుతారు. రాజ్యపదవిని పొందడంలో కష్టపడవలసి ఉంటుంది. అనంతమైన తండ్రిని నేను ఎంత స్మృతి చేస్తున్నాను అని ప్రతి ఒక్కరూ తమ హృదయాన్ని ప్రశ్నించుకోవాలి. తండ్రి స్మృతిని మర్చిపోతున్నాము అని అంటారు. అరే, అజ్ఞాన కాలములో ఎప్పుడైనా మేము తండ్రిని మర్చిపోతున్నాము అని అంటారా.

బాబా అంటారు - ఎన్ని తుఫానులు వచ్చినా కానీ మీరు కదలకూడదు. తుఫానులు వస్తాయి, కానీ కర్మేంద్రియాలతో మాత్రం ఎటువంటి కర్మలు చేయకండి. బాబా, మాయ గారడి చేసింది అని అంటారు. బాబా అంటారు - మధురాతి-మధురమైన పిల్లలూ స్మృతి చేసినట్లయితే తుప్పు వదిలిపోతుంది. ఆత్మపై తుప్పు చేరుకుంటుంది, అది స్మృతి ద్వారా తొలుగుతుంది. తండ్రి కూడా బిందువే. తండ్రి స్మృతి తప్ప తుప్పును వదిలించేందుకు ఇంకే ఉపాయమూ లేదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే,

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. కళ్యాణకారీ తండ్రికి మనం పిల్లలము, అందుకే స్వయం మరియు సర్వుల కళ్యాణమునూ చేయాలి. సంపాదన

సమాప్తమైపోయే విధమైన కర్మలేవీ జరుగకూడదు, ఇందులో జాగ్రత్తగా ఉండాలి.

2. చదువును బాగా చదువుకొని జ్ఞాన రత్నాలతో మీ జోలెను నింపుకోవాలి. స్కాలర్షిప్ తీసుకునేందుకు పురుషార్థము చేయాలి. తండ్రి సమానముగా చింతలన్నింటి నుండి దూరముగా, నిశ్చింతులుగా ఉండాలి.

వరదానము:- రియలైజేషన్ యొక్క శక్తి ద్వారా పాత స్వభావము, సంస్కారాల నుండి అతీతంగా అయ్యే మాయాజీత్ భవ

ఈ పాత దేహము యొక్క స్వభావము మరియు సంస్కారాలు చాలా కఠినమైనవి, ఇవి మాయాజీతులుగా అవ్వటంలో చాలా విఘ్నరూపంగా అవుతాయి. స్వభావ-సంస్కారాల రూపీ సర్పము అంతమైపోతుంది కూడా, కానీ రేఖ మిగిలిపోతుంది, అది సమయము వచ్చినప్పుడు పదే-పదే మోసగిస్తుంది. చాలాసార్లు మాయకు ఎంతగా వశీభూతులైపోతారంటే, ఇక తప్పును తప్పుగా కూడా భావించరు. పరవశులైపోతారు. అందుకే చెక్ చేసుకోండి మరియు రియలైజేషన్ యొక్క శక్తి ద్వారా దాగి ఉన్న పాత స్వభావ-సంస్కారాల నుండి అతీతంగా అవ్వండి, అప్పుడు మాయాజీతులుగా అవుతారు.

స్లోగన్:- ‘‘నాది’’ అనే అనేక సంబంధాలను సమాప్తి చేయటమే ఫరిశ్తాగా అవ్వటము.